క్లుప్తంగా

పేదలకు అన్నదానం



పేదలకు అన్నదానం చేస్తున్న సాయిబాబా సేవా సమాజం ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: శ్రీద్వారకామాయి శ్రీషిర్డీ సాయిబాబా సేవా సమాజం ఆధ్వర్యంలో ఆదివారం సాయిమందిరం వద్ద పేదలకు అన్నదానం చేశారు. శ్రీద్వారకామాయి శ్రీషిర్డీ సాయిబాబా సేవా సమాజం అన్నదానం చేపట్టి 8 ఏళ్లు పూర్తి చూసుకున్న సందర్భంగా అన్నదాన వార్షిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. అనంతరం మధ్యాహ్నం 1500 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీషిర్డీ సాయి బాబా సేవా సమాజం ప్రతినిధులు మబ్బు దేవనారాయణరెడ్డి, కుడితి సుబ్రమణ్యం, బాలకృష్ణ, దుర్గం శ్రీనివాస్, మర్థం శివ, పి.వి జయలక్ష్మి, సి.రమేష్, హరిబాబు, శ్రీను యాదవ్, పి.రాణి, పి.ప్రభాకర్, వై.లక్ష్మీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రేక్షకుల ఆదరణ మరువలేనిది



థియేటర్ వద్ద సందడి చేస్తున్న అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ మేళం చిత్రం యూనిట్

తిరుపతి కల్చరల్: అంబాజీ పేట మ్యారేజ్ బ్యాండ్‌మేళం చిత్రం పట్ల ప్రేక్షకుల చూపుతున్న ఆదరణ మరువలేనిదని ఆ చిత్రం యూనిట్ తెలిపింది. అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ మేళం చిత్రం ప్రమోషన్‌లో భాగంగా తిరుపతికి విచ్చేసిన ఆ చిత్రం హీరో సుహాస్, హీరోయిన్ శివాని, దర్శకుడు దుశ్యంత్, నిర్మాత ధీరజ్ ఆదివారం రాత్రి గ్రూప్ థియేటర్స్‌లోని ప్రతాప్ థియేటర్‌కు విచ్చేశారు. గ్రూప్ థియేటర్స్ అధినేత, మాజీ ఎమ్మెల్యే చదలవాడ కృష్ణమూర్తి, సీడెడ్ డిస్ట్రిబ్యూటర్ కనకదుర్గ ఫిలిమ్స్ అధినేత యతేంద్రరెడ్డి, సతీష్, చెన్నుపాటి కృష్ణ పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం చిత్రం యూనిట్ ప్రేక్షకులతో కలిసి చిత్రాన్ని తిలకిస్తూ సందడి చేశారు.

తిరుపతి గంగమ్మకు విశేష పూజలు



విశేషాలంకరణలో అమ్మవారు

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు చెరువు కట్టపై వెలసిన శ్రీతిరుపతి గంగమ్మకు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి వేకువ జామున అభిషేకం, అర్చనలు నిర్వహించి, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులకు ఆలయ ధర్మకర్తలు రాగిజావ పంపిణీ చేశారు.

చంద్రగిరిలో దగ్ధమైన గుడిసె



పూరిగుడిసెపై మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

చంద్రగిరి: ఆకుతోట వీధిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఆదివారం పూరిగుడిసె కాలిపోయింది. వివరాల్లోకి వెళ్తే... ఆకుతోట వీధికి చెందిన ధనమ్మకు చెందిన చుట్టు గుడిసెలో ఆదివారం ఉదయం హఠాత్తుగా మంటలు అంటుకున్నాయి. స్థానికులు, ఫైర్ సిబ్బంది సకాలంలో చేరుకుని మంటలను ఆర్పివేశారు. ప్రమాదం జరిగిన సమయంలో వృద్ధురాలు ధనమ్మ గుడిసెలో లేకపోవడంతో ప్రమాదం తప్పింది. గుడిసె పూర్తి కాలిపోవడంతో కట్టుబట్టలతో వృద్ధురాలు మిగిలిపోయింది. గుడిసెలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగినట్లు ఫైర్ అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు.

అమ్మవారి సేవలో పుదుచ్చేరి న్యాయ శాఖ మంత్రి



పద్మావతి అమ్మవారి సేవలో పుదుచ్చేరి న్యాయ శాఖ మంత్రి లక్ష్మణ్‌నారాయణ

తిరుపతి రూరల్: తిరుచానూరు పద్మావతి అమ్మవారిని ఆదివారం పుదుచ్చేరి న్యాయ శాఖా మంత్రి లక్ష్మణ్‌నారాయణ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారి కుంకుమసేవలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాధికారులు మంత్రికి దర్శన ఏర్పాట్లు చేసి, ప్రసాదాలు అందించారు.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం

- ప్రజా సేవకు దిక్సూచి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి
- ఆయన కుమారుడినని చెప్పకునేందుకు గర్వపడుతున్నాను
- చంద్రగిరిలో అభివృద్ధికి నిదర్శనం కందులవారి పల్లి
- సంక్షేమం, అభివృద్ధే అభిమతంగా ప్రజా సేవకు అంకితమవుతా..
- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వెల్లడి
- చంద్రగిరి మండలంలో 2వ రోజు పర్యటన
- 'ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి వెల్లువెత్తిన ప్రజాదరణ



ప్రజలకు అభివాదం చేస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



పూలతో ఘన స్వాగతం పలుకుతున్న జనం

తిరుపతి రూరల్/చంద్రగిరి: సీఎం జగనన్న పాలనలో సంక్షేమమే ధ్యేయంగా.. ప్రగతే లక్ష్యంగా.. ప్రజా ప్రభుత్వం సమర్థవంతంగా ముందుకు సాగుతోందని తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు సొంత పంచాయతీ కందులవారిపల్లిలో చేపట్టిన అభివృద్ధే నిదర్శనమన్నారు. కళ్లెదుట అభివృద్ధిని చూస్తూ కూడా రాజకీయ విమర్శలు చేస్తున్న వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. చంద్రగిరి మండల పర్యటనలో భాగంగా రెండో రోజు ఆదివారం కొటాల, చిన్నరామాపురం, కందులవారిపల్లి, ఎ.రంగంపేట పంచాయతీలలో ఆయన పర్యటించారు. ఈ పంచాయతీలలో నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమానికి ప్రజాదరణ వెల్లువెత్తింది. ఆయా పంచాయతీలలో తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డికి పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పూల వర్షం కురిపిస్తూ ఆహ్వానం పలికారు. ఎ.రంగంపేటలో మోహిత్‌రెడ్డిని భారీ గజమాలతో సత్కరించారు. అనంతగురప్పగారిపల్లి, కొటాల, పుల్లయ్యగారిపల్లి, బందార్లపల్లి.. చిన్న రామాపురం, కొండ్రెడ్డి కండ్రిగ, శేషాపురం, కందులవారి పల్లి, ఎ.రంగంపేటలో పార్టీ జెండా ఆవిష్కరణలు అట్టహాసంగా నిర్వహించారు. జై జగన్ నినాదంతో హోరెత్తించారు. అనంతరం సభా ప్రాంగణాలు వద్ద అభివృద్ధి, సంక్షేమ పథకాల నిధుల వివరాలతో కూడిన బోర్డులను ఆవిష్కరించారు.

మాట తప్పడు.. మడమ తిప్పడు

ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. మాట తప్పని.. మడమ తిప్పని నాయకుడు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కొనియాడారు. ప్రతి గడపలో సంక్షేమ ఫలాలు అందించారన్నారు. రూ.25 లక్షల వరకు ఆరోగ్య శ్రీ ద్వారా వైద్య సేవలకు అవకాశం కల్పించారని వెల్లడించారు. ప్రతి మహిళకు వైఎస్ఆర్ ఆసరా ద్వారా రూ.లక్ష వరకు లబ్ధి చేకూరింది వివరించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అమ్మ ఒడి, ఫీజు రీ యింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెన, నాడు–నేడు పథకం ద్వారా పాఠశాలల అభివృద్ధి తదితర మహోన్నతమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ.3 వేల వరకు పెన్షన్ అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపి దేవుడిగా నిలిచారన్నారు. రైతన్నలను ఆదుకునేందుకు రైతు భరోసా పథకం, రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుతో.. వ్యవసాయానికి మరింత తోడ్పాటు, గ్రామాలలో సచివాలయం, వైద్య ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటుతో ప్రజల చెంతకే పాలనను తెచ్చి ప్రజాభిమానాన్ని చూరగొన్నారని తెలియజేశారు. ఎవరూ ఊహించని విధంగా అభివృద్ధిని పరుగులు పెట్టించారన్నారు. ఇవన్నీ కొనసాగాలంటే ఆంధ్రప్రదేశ్‌కు సీఎంగా జగనన్నే కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మీకు మేలు జరిగితేనే ఓటు వేయండని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను కోరుతున్నారని, ఆ మాట వెనుక ప్రజలకు మేలు చేశామన్న ధైర్యం ఉందని స్పష్టం చేశారు.

ప్రజలే నా కుటుంబం

రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా సీఎం పాలన కొనసాగిస్తుండగా.. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చంద్రగిరి నియోజకవర్గ ప్రజలే తన కుటుంబంగా భావించి సేవ చేస్తున్నారని మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. కరోనా సమయంలో, విపత్కర పరిస్థితుల్లోనూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అండగా నిలిచారని తెలిపారు. పండుగల్లో తన కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని ప్రజలందరికీ కానుకలు అందించారని గుర్తు చేశారు. అందుకే ప్రజలకు నిరంతరం అందుబాటులోకి ఉంటూ.. ప్రజాసేవకు అంకితమవుతూ.. కుటుంబ సభ్యులైన తమను కూడా నిత్యం ప్రజా సేవలో తరించేలా చేశారన్నారు. నిరంతరం ప్రజా సేవలో తరించే చెవిరెడ్డి కొడుకు అని చెప్పుకునేందుకు తాను గర్వపడుతున్నానని తెలియజేశారు. చంద్రగిరి ప్రజల అభిమానాన్ని చూరగొన్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడిగా మీ ముందుకు వస్తున్నానని తనను ఆదరించి ఆశీర్వదించాలని, వైఎస్ఆర్ సీపీని గెలిపించాలని కోరారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ.. సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రజా సేవకు అంకితమవుతానన్నారు.

ఇది కదా అభివృద్ధి

- కొటాల గ్రామ పంచాయతీలో రూ.7.74 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా, రూ.23.94 కోట్ల సంక్షేమ నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు.
- చిన్న రామాపురంలో రూ.8.69 కోట్లతో 234 పనులు చేపట్టారు. 4,798 మంది లబ్ధిదారులకు నేరుగా వారి అకౌంట్లలోనే రూ.17.79 కోట్లు సంక్షేమ నిధులు జమ చేశారు.
- కందుల వారి పల్లిలో రూ.9.21 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా, 3,729 మంది లబ్ధిదారులకు రూ.15 కోట్ల సంక్షేమ నిధులు పంపిణీ చేశారు.
- ఎ.రంగంపేటలో రూ.9.41 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా, రూ.24.06 కోట్ల సంక్షేమ నిధులు 6,756 మంది లబ్ధిదారుల ఖాతాలకు చేర్చినట్లు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. అభివృద్ధి అంతా ఆన్ రికార్డు అని, విమర్శలు చేసే వారు సైతం చూసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు దేవారెడ్డి, నాగరాజు, కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మస్తాన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాలపై వదంతులు నమ్మొద్దు

- ఉద్యోగులకు ఇంటి పట్టాలు నేరుగా టీటీడీనే అందిస్తోంది
- టీటీడీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చీర్ల కిరణ్



విలేకర్లతో మాట్లాడుతున్న చీర్ల కిరణ్

తిరుపతి(అలిపిరి): ఉద్యోగులందరికీ ఇంటి స్థలాలను నేరుగా టీటీడీ సంస్థ అందిస్తోందని... ఇందులో ఎవరికీ ఎలాంటి అపోహలు వద్దని.. కొందరి మోసపూరిత మాటలు నమ్మవద్దని టీటీడీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చీర్ల కిరణ్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఉద్యోగులు ఎంతో సంతోషంగా పట్టాలు రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న సమయంలో డబ్బులు చెల్లించరాదని.. మాయమాటలు చెబుతున్నారన్నారు. వాటిని నమ్మకుండా 5వ తేదీ సోమవారం నుంచి ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ సమీపంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయంలో 15 మంది ఉద్యోగులతో ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభిస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో లైజన్ ఆఫీసర్లుగా వెల్ఫేర్ ఆఫీసర్ స్నేహలత, డెప్యూటీ ఈవో ప్రశాంతి, డెప్యూటీ ఈవో విజయలక్ష్మీ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్లు చేయబడుతాయని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ త్వరగా ఇంటి స్థలాల ఖరీదు రూ.2,99,483తోపాటు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.24,650 మొత్తం రూ.3,24,133 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఫ్లాట్ ఖరీదుతో పాటు రిజిస్ట్రేషన్ ఫీజు కట్టిన వారికి సీనియారిటీ ప్రకారం రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఇంటి స్థలాలను పొందిన ఉద్యోగులు 15 సంవత్సరాల వరకు అమ్మడానికి కుదరదు అనే నిబంధనను టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు సడలించారన్నారు. ఇంటి స్థలాలపై ఎటువంటి సందేహాలు ఉన్నా వెల్ఫేర్ ఆఫీసర్‌ను గానీ టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్‌ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో టీటీడీ కార్యవర్గ సభ్యులు రంగా నాయక్, హేమలత, ఇ.సునీల్ కుమార్, శ్రీహరి, రేఖ, కొప్పర్తి శివ, అశోక్ కుమార్, కోలా గిరి, ఈ.శ్రీనివాస మూర్తి, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



మెకానిక్ కుటుంబానికి నగదు అందజేస్తున్న అసోసియేషన్ నేతలు

తిరుపతి కల్చరల్: మెకానిక్ వృత్తే కుటుంబ ఆధారంగా పని చేస్తూ జీవిస్తున్న మెకానిక్ లక్ష్మీనారాయణ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై వికలాంగుడైన నేపథ్యంలో ఆయన కుటుంబానికి టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి ఆదివారం రూ.20వేలు అందజేశారు. తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న మెకానిక్ కుటుంబం స్థితిని గుర్తించి అసోసియేషన్ తరపున రూ.10 వేలు, భాకరాపేట ఇన్‌చార్జ్ ముకుబుల్లా, సభ్యుల తరపున మరో రూ.10వేలు మొత్తం రూ.20 వేలు రూపాయలను అందజేసి చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా మునిరెడ్డి మాట్లాడుతూ టూ వీలర్ మెకానిక్స్‌ను, వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడమే అసోసియేషన్ ప్రధాన లక్ష్యమన్నారు. రానున్న రోజుల్లో మెకానిక్స్‌కు ప్రభుత్వం నుంచి అనేక ఫలాలు పొందే విధంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి జలంధర్, కోశాధికారి గౌస్‌బాషా, సహాయ కార్యదర్శి గురువాచారి, కమిటీ ఇన్‌చార్జ్ సోమశేఖర్, వాసు, ధరణి పాల్గొన్నారు.

ఘనంగా చాకిరేవు దేవర్లు



పూజల్లో పాల్గొన్న రజక కుటుంబ సభ్యులు

భాకరాపేట(ఎర్రావారిపాళెం): ఎర్రావారిపాళెం మండలంలోని చింతగుంట పంచాయతీ పసుపులేటివారిపల్లెలో ఆదివారం చాకిరేవు దేవర్లను రజకులు కోలాహలంగా నిర్వహించారు. ఏటా సంక్రాంతి సంబరాల అనంతరం ఈ దేవర్లు నిర్వహించడం పరిపాటి. తొలుత రజకులు తమ ఇళ్ల నుంచి పూజాసామగ్రితో ఊరేగింపుగా స్థానిక రెడ్డిచెరువు మొరవ వద్దకు కుటుంబాలతో చేరుకున్నారు. అక్కడ వీరభద్ర స్వామి, గంగమ్మ శిలలకు పందిళ్లు వేసి, ప్రత్యేకంగా అలంకరించి, పోలి శివ సుబ్రమణ్యం సోదరులు, యండ్లూరి సిద్ధరామయ్య సోదరులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజార్చనలు చేశారు. తమ మొక్కులు చెల్లించారు. అక్కడే చీరాలమ్మకు సైతం పూజలు చేశారు. అనంతరం అక్కడ వంటలు చేసి సామూహిక భోజనాలతో సందడి చేశారు.

అంజమ్మకు నివాళి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి



అంజలి ఘటిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

పాకాల: మండలంలోని సామిరెడ్డిపల్లి గ్రామంలో మాజీ ఏఎంసీ చైర్మన్ జెట్టిగుండ్ల జనార్దన్ రెడ్డి తల్లి జెట్టిగుండ్ల అంజమ్మకు చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్ఆర్ సీపీ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అంజమ్మకు నివాళులర్పించారు. ఆదివారం సామిరెడ్డిపల్లిలో అంజెమ్మ కర్మక్రియల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే, తుడా చైర్మన్ హాజరై ఆమె చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్.జయదేవ్‌నాయుడు, చెన్నకేశవరెడ్డి, నంగ నరేష్‌రెడ్డి, హరికృష్ణారెడ్డి, మునీశ్వర్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, సురేష్‌రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి



పార్వతి

పాకాల: అగ్ని ప్రమాదంలో గాయపడిన మహిళ తిరుపతి రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆదివారం కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మంగళవారం మండలంలోని దామలచెరువు పంచాయతీ, కేశవ హరిజనవాడలోని గుండెకాయల జ్యోతిప్రసాద్, గుండెకాయల పార్వతి ఇంటిలో జరిగిన అగ్ని ప్రమాదం తెలిసిందే. ఈ ఘటనలో జ్యోతిప్రసాద్, పార్వతిలతో పాటు గాయపడిన మహేష్ శనివారం మృతి చెందాడు, అదే క్రమంలో ఆదివారం పార్వతి కూడా చికిత్స పొందుతూ మృతి చెందింది. గుర్తు తెలియని దుండగులు తమ ఇంటిని పెట్రోల్ పోసి నిప్పు అంటించారని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు త్వరగా దుండగులను పట్టుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా...



భూమన అభినయ్‌రెడ్డికి హారతులతో స్వాగతం

- ఆత్మీయ సమావేశంలో డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఆశీర్వదించండి..అభివృద్ధిలో అండగా ఉంటానని తిరుపతి నగర డెప్యూటీ మేయర్, నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయర్‌రెడ్డి కోరారు. ఆదివారం ఆయన తిరుపతిలోని ఎంఆర్‌పల్లి ఎస్వీ నగర్‌తోపాటు కొర్లగుంటలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తిరుపతి నగరంలో అన్ని సమస్యలపై పూర్తి అవగాహన పొందినట్లు వెల్లడించారు.గత 40 ఏళ్లలో ఎన్నడూ చూడని అభివృద్ధి చూస్తున్నారని గుర్తుచేశారు. ప్రధానంగా ఈ రెండున్నరేళ్లలోనే 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు, 5 ఫ్రీలెఫ్టులు, 7 స్లిప్‌వే రోడ్లు నిర్మించి నగరాన్ని అద్భుతంగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు.అలాగే ప్రతి వార్డ్‌లో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించి నగర రూపురేఖలు మార్చామని వెల్లడించారు. మరోవైపు చెన్నారెడ్డి కాలనీలో పురాతనమైన చారిత్రాత్మక మంచినీళ్ల కుంటని ఆధునీకరణ చేసి నగర ప్రజలకి అందుబాటులోకి తీసుకొచ్చామని వివరించారు. ఆధ్యాత్మిక ప్రాంతమైన నగర కూడళ్లలో సుందరమైన బొమ్మలు ఏర్పాటు చేసి చూపరులను ఆకట్టుకునేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు.పంగలూరి సీతమ్మ రోడ్డు వేసి ఎమ్మార్ పల్లి మార్గంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. సమస్యలు తెలిసిన వ్యక్తిగా..నగర అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నట్లు తెలియజేశారు. 4వేల కెమెరాలు ఏర్పాటు చేసి నగరాన్ని క్రైమ్ ఫ్రీ సిటీగా మార్చమని చెప్పారు.వచ్చే 5 సంత్సరాలలో తిరుపతిని మహానగరంలా తీర్చిదిద్ది.. మెట్రో సిటీలతో పోటీ పడేలా తయారు చేస్తామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో...మీ ఆశీర్వాదం కోసం మీ ముందుకు వస్తానని తప్పకుండా దీవించాలని ప్రార్థించారు. ఓవైపు సంక్షేమం చూస్తూనే మరోవైపు అభివృద్ధి చేస్తున్నామని, గతంలో మన ఎలా ఉంది ఇప్పుడు మన తిరుపతి ఎలా ఉందో అంతా గుర్తించాలని కోరారు. నగరానికి ఐటీ పరిశ్రమలను తీసుకొచ్చే బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు చెప్పారు. మరింత అభివృద్ధి చేయడానికి నగర ప్రజల మద్దతును కోరారు. భూమన అభినయ్‌రెడ్డితోపాటు టౌన్‌బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, 8వ డివిజన్ కార్పొరేటర్ మునిరెడ్డి, పలువురు వైఎస్ఆర్ సీపీ నేతలు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.





ఆత్మీయ సమావేశానికి హాజరైన ప్రజలు, అభివాదం చేస్తున్న భూమన అభినయ్‌రెడ్డి

ఓటేరులో వెల్లువెత్తిన ఆదరణ



ఓటేరు పంచాయతీలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

- ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి లక్ష్మికి అడుగడుగున నీరాజనం

తిరుపతి రూరల్: మండలంలో ఓటేరు పంచాయతీలో వైఎస్ఆర్ సీపీ నేతలకు జనం అపూర్వ స్వాగతం పలికారు. దేశం గర్వించేలా, ప్రతి పేదవాని ఇంట్లో సంక్షేమ ఫలాలను అందజేసిన జననేత జగనన్నకు జేజేలు అంటూ నినదించారు. గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి ఆదివారం ఓటేరు పంచాయతీలో పాదయాత్ర చేపట్టారు. గడప గడపకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధిని కరపత్రాల ద్వారా వివరించారు. పంచాయతీ పార్టీ అధ్యక్షుడు బీగాల చంద్రమౌళి ఆధ్వర్యంలో గ్రామస్తులు మంగళవాయిద్యాలు, పూలవర్షంతో ఆమెకు అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఇంటి ముందుకు వచ్చిన ఆమెకు స్థానిక మహిళలు హారతి పట్టి సాదర స్వాగతం పలికారు. సమస్యలకు నిలయంగా ఉన్న ఓటేరు పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డికే దక్కిందని స్థానికులు ఉద్ఘాటించారు. ప్రతి వీధిలోనూ ఆమెకు అభివృద్ధి పనులను చూపిస్తూ ఎమ్మెల్యే చెవిరెడ్డిపై తమ అభిమానాన్ని చాటారు. యువకుడు, చదువుకున్న వ్యక్తి, పెద్దలపై గౌరవం కలిగిన మోహిత్‌రెడ్డి ప్రజా జీవితంలోకి వచ్చినందున తమకు అంతా మంచే జరుగుతుందని విశ్వసిస్తున్నట్లు పలువురు మహిళలు తమ మనసులో మాటను బహిర్గతం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, రాజా, ఉపసర్పంచ్ చంద్రమౌళి, కిరణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

త్రీడీ ఎఫెక్ట్ రొంబా సూపర్



చంద్రగిరి కోటలో పుదుకుప్పం తమిళ హైస్కూలు విద్యార్థినీ విద్యార్థులు



సత్యవేడు: 'డే..డే.. అంగ్ పార్ డా..అంద పెరియ కాడు పాంబు నంబ మేల్‌కు వరుదు..రొంబా భయమా ఇరుక్కుదు..(రేయ్..రేయ్ అది చూడరా ..ఆ కొండ చిలువ మన మీదకు వస్తోంది.. నాకు చాలా భయంగా ఉంది)..'..అని కొందరు 'అమ్మో! మేలిరిందు పెరియ కల్ నంబు మేల్ వుయ్‌రా మరి యక్కీదు.. పోయిడలాం ఇంగిరిందు(ఆ పెద్ద గ్రహ శకలాలు మన మీద పడేలా వస్తున్నాయ్..మనం ఇక్కడ నుంచి వెళ్లిపోదాం..)..త్రీ డీ ఎఫెక్ట్ రొంబా సూపర్ డా ..(త్రీడీ ఎఫెక్ట్ భలే ఉన్నాయ్ రా)' ఇదీ మండలంలోని పుదుకుప్పం తమిళ మీడియం హైస్కూలు విద్యార్థినీ విద్యార్థుల్లో ఒకింత భయం, ఆనందం, ఏదో కొత్త లోకంలో విహరిస్తున్నట్టు.. ఊపిరి సలపనివ్వని ఉద్వేగంతో ఊగిపోయారు. ఈ స్కూలు నుంచి తొలిసారి 75మంది విద్యార్థినీ విద్యార్థులను ప్రత్యేక బస్సులో విజ్ఞాన విహారయాత్రకు తిరుపతి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు టీచర్లు తీసుకెళ్లారు. తొలుత తిరుపతి కలెక్టరేట్, ఆ తర్వాత చంద్రగిరి కోట, జూపార్క్, తిరుపతిలోని సైన్స్ సెంటర్, ఇస్కాన్ మందిరాన్ని సందర్శించారు. ఆయా ప్రాంతాల గురించి టీచర్లు వారికి వివరించారు. జూపార్క్‌లో రకరకాల వన్యప్రాణులను ప్రత్యక్షంగా చూసి కేరింతలు కొట్టారు. ఇవంతా ఒక ఎత్తైతే, సైన్స్‌సెంటర్ మినీ ఆడిటోరియంలో పది నిమిషాల నిడివితో 'అనిమల్ ప్లానెట్' త్రీడీ లఘు చిత్రం చూడడం వారికి సరికొత్త అనుభూతినిచ్చింది. త్రీ డీ కళ్లద్దాల ఎఫెక్ట్ వారిని వన్యప్రాణుల మధ్య సంచరిస్తున్నట్టు, గ్రహాంతరయానం చేసినట్టు అనుభూతికి గురై ఉద్వేగంతో తమ విద్యార్థులు కేరింతలు కొట్టారని ఇంగ్లిష్ టీచర్ జగదీష్ చెప్పారు. పట్నం చూడని తమిళనాడు సరిహద్దు మారుమూల ప్రాంతాల విద్యార్థులకు విజ్ఞాన విహారయాత్ర మధురానుభూతులు మిగిల్చింది. విహారయాత్రలో టీచర్లు శివ, ఏకాంబరం, మునిబాల, ఆంథోని, వ్యాయామోపాధ్యాయురాలు కె.గ్రేస్‌ప్రతిమ పాల్గొన్నారు.

క్లుప్తంగా

అమ్మవారి సేవలో పుదుచ్చేరి న్యాయ శాఖ మంత్రి


పద్మావతి అమ్మవారి సేవలో పుదుచ్చేరి న్యాయ శాఖ మంత్రి లక్ష్మణ్‌నారాయణ

తిరుపతి రూరల్: తిరుచానూరు పద్మావతి అమ్మవారిని ఆదివారం పుదుచ్చేరి న్యాయ శాఖా మంత్రి లక్ష్మణ్‌నారాయణ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారి కుంకుమసేవలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాధికారులు మంత్రికి దర్శన ఏర్పాట్లు చేసి, ప్రసాదాలు అందించారు.

వాసవి క్లబ్ అధ్యక్షుడిగా ధమరుకనాథ గుప్తా


వాసవి క్లబ్ నియామక పత్రాలను అందజేస్తున్న సురేష్‌బాబు, సభ్యులు

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు శ్రీవాసవి క్లబ్ అధ్యక్షుడిగా నూనె ధమరుకనాథ గుప్తాను నియమిస్తున్నట్లు జిల్లా వి211ఎ గవర్నర్ సోమిశెట్టి సురేష్‌బాబు తెలిపారు. ఆదివారం చిన్నగొట్టిగల్లు శ్రీవాసవి క్లబ్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా గౌరి హరీష్‌బాబు, ట్రెజరర్‌గా గౌరి వెంకటసుబ్బరాజును, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీఆర్‌వో ప్రభాకర్, కేబినెట్ ట్రెజరర్ మహిధర్, రీజనల్ చైర్‌పర్సన్ జయచంద్ర, జోన్ చైర్‌పర్సన్ జూటూరు అరవింద్, నరసింహులు, గోవర్ధన్, రాజా విజయ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరిలో దగ్ధమైన గుడిసె


పూరిగుడిసెపై మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

చంద్రగిరి: ఆకుతోట వీధిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఆదివారం పూరిగుడిసె కాలిపోయింది. వివరాల్లోకి వెళ్తే... ఆకుతోట వీధికి చెందిన ధనమ్మకు చెందిన చుట్టు గుడిసెలో ఆదివారం ఉదయం హఠాత్తుగా మంటలు అంటుకున్నాయి. స్థానికులు, ఫైర్ సిబ్బంది సకాలంలో చేరుకుని మంటలను ఆర్పివేశారు. ప్రమాదం జరిగిన సమయంలో వృద్ధురాలు ధనమ్మ గుడిసెలో లేకపోవడంతో ప్రమాదం తప్పింది. గుడిసె పూర్తి కాలిపోవడంతో కట్టుబట్టలతో వృద్ధురాలు మిగిలిపోయింది. గుడిసెలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగినట్లు ఫైర్ అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు.

తిరుపతి గంగమ్మకు విశేష పూజలు


విశేషాలంకరణలో అమ్మవారు

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు చెరువు కట్టపై వెలసిన శ్రీతిరుపతి గంగమ్మకు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి వేకువ జామున అభిషేకం, అర్చనలు నిర్వహించి, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులకు ఆలయ ధర్మకర్తలు రాగిజావ పంపిణీ చేశారు.

ఘనంగా చాకిరేవు దేవర్లు


పూజల్లో పాల్గొన్న రజక కుటుంబ సభ్యులు

భాకరాపేట(ఎర్రావారిపాళెం): ఎర్రావారిపాళెం మండలంలోని చింతగుంట పంచాయతీ పసుపులేటివారిపల్లెలో ఆదివారం చాకిరేవు దేవర్లను రజకులు కోలాహలంగా నిర్వహించారు. ఏటా సంక్రాంతి సంబరాల అనంతరం ఈ దేవర్లు నిర్వహించడం పరిపాటి. తొలుత రజకులు తమ ఇళ్ల నుంచి పూజాసామగ్రితో ఊరేగింపుగా స్థానిక రెడ్డిచెరువు మొరవ వద్దకు కుటుంబాలతో చేరుకున్నారు. అక్కడ వీరభద్రస్వామి, గంగమ్మ శిలలకు పందిళ్లు వేసి, ప్రత్యేకంగా అలంకరించి, పోలి శివ సుబ్రమణ్యం సోదరులు, యండ్లూరి సిద్ధరామయ్య సోదరులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజార్చనలు చేశారు. తమ మొక్కులు చెల్లించారు. అక్కడే చీరాలమ్మకు సైతం పూజలు చేశారు. అనంతరం అక్కడ వంటలు చేసి సామూహిక భోజనాలతో సందడి చేశారు.

కందులవారిపల్లి పంచాయతీలో జరిగిన సభలో మాట్లాడుతున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి


రంగంపేటలో భారీగా తరలివచ్చిన ప్రజలు


పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం

- ప్రజా సేవకు దిక్సూచి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి
- ఆయన కుమారుడినని చెప్పుకునేందుకు గర్వపడుతున్నాను
- చంద్రగిరిలో అభివృద్ధికి నిదర్శనం కందులవారి పల్లి
- సంక్షేమం, అభివృద్ధే అభిమతంగా ప్రజా సేవకు అంకితమవుతా..
- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వెల్లడి
- చంద్రగిరి మండలంలో 2వ రోజు పర్యటన
- 'ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమానికి వెల్లువెత్తిన ప్రజాదరణ



వెల్లువెత్తిన అభిమానం, చిన్నరామాపురంలో అభిమానులకు అన్నం వడ్డిస్తూ....

తిరుపతి రూరల్/చంద్రగిరి: సీఎం జగనన్న పాలనలో సంక్షేమమే ధ్యేయంగా.. ప్రగతే లక్ష్యంగా.. ప్రజా ప్రభుత్వం సమర్థవంతంగా ముందుకు సాగుతోందని తుడా చైర్మన్, వైఎస్‌ఆర్ సీపీ చంద్రగిరి సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు సొంత పంచాయతీ కందులవారిపల్లిలో చేపట్టిన అభివృద్ధే నిదర్శనమన్నారు. కళ్లెదుట అభివృద్ధిని చూస్తూ కూడా రాజకీయ విమర్శలు చేస్తున్న వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. చంద్రగిరి మండల పర్యటనలో భాగంగా రెండో రోజు ఆదివారం కొటాల, చిన్నరామాపురం, కందులవారిపల్లి, ఎ.రంగంపేట పంచాయతీలలో ఆయన పర్యటించారు. ఈ పంచాయతీలలో నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమానికి ప్రజాదరణ వెల్లువెత్తింది. ఆయా పంచాయతీలలో తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డికి పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పూల వర్షం కురిపిస్తూ ఆహ్వానం పలికారు. ఎ.రంగంపేటలో మోహిత్‌రెడ్డిని భారీ గజమాలతో సత్కరించారు. అనంతగురప్పగారిపల్లి, కొటాల, పుల్లయ్యగారిపల్లి, బందార్లపల్లి.. చిన్న రామాపురం, కొంగ్రెడ్డి కండ్రిగ, శేషాపురం, కందులవారి పల్లి, ఎ.రంగంపేటలో పార్టీ జెండా ఆవిష్కరణలు అట్టహాసంగా నిర్వహించారు. జై జగన్ నినాదంతో హోరెత్తించారు. అనంతరం సభా ప్రాంగణాలు వద్ద అభివృద్ధి, సంక్షేమ పథకాల నిధుల వివరాలతో కూడిన బోర్డులను ఆవిష్కరించారు.

మాట తప్పడు.. మడమ తిప్పడు

ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. మాట తప్పని.. మడమ తిప్పని నాయకుడు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కొనియాడారు. ప్రతి గడపలో సంక్షేమ ఫలాలు అందించారన్నారు. రూ.25 లక్షల వరకు ఆరోగ్య శ్రీ ద్వారా వైద్య సేవలకు అవకాశం కల్పించారని వెల్లడించారు. ప్రతి మహిళకు వైఎస్‌ఆర్ ఆసరా ద్వారా రూ.లక్ష వరకు లబ్ధి చేకూరింది వివరించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అమ్మ ఒడి, ఫీజు రీ యింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెన, నాడు–నేడు పథకం ద్వారా పాఠశాలల అభివృద్ధి తదితర మహోన్నతమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ.3 వేల వరకు పెన్షన్ అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపి దేవుడిగా నిలిచారన్నారు. రైతన్నలను ఆదుకునేందుకు రైతు భరోసా పథకం, రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుతో.. వ్యవసాయానికి మరింత తోడ్పాటు, గ్రామాలలో సచివాలయం, వైద్య ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటుతో ప్రజల చెంతకే పాలనను తెచ్చి ప్రజాభిమానాన్ని చూరగొన్నారని తెలియజేశారు. ఎవరూ ఊహించని విధంగా అభివృద్ధిని పరుగులు పెట్టించారన్నారు. ఇవన్నీ కొనసాగాలంటే ఆంధ్రప్రదేశ్‌కు సీఎంగా జగనన్నే కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మీకు మేలు జరిగితేనే ఓటు వేయండని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను కోరుతున్నారని, ఆ మాట వెనుక ప్రజలకు మేలు చేశామన్న ధైర్యం ఉందని స్పష్టం చేశారు.

ప్రజలే నా కుటుంబం

రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా సీఎం పాలన కొనసాగిస్తుండగా.. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చంద్రగిరి నియోజకవర్గ ప్రజలే తన కుటుంబంగా భావించి సేవ చేస్తున్నారని మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. కరోనా సమయంలో, విపత్కర పరిస్థితుల్లోనూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అండగా నిలిచారని తెలిపారు. పండుగల్లో తన కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని ప్రజలందరికీ కానుకలు అందించారని గుర్తు చేశారు. అందుకే ప్రజలకు నిరంతరం అందుబాటులోకి ఉంటూ.. ప్రజాసేవకు అంకితమవుతూ.. కుటుంబ సభ్యులైన తమను కూడా నిత్యం ప్రజా సేవలో తరించేలా చేశారన్నారు. నిరంతరం ప్రజా సేవలో తరించే చెవిరెడ్డి కొడుకు అని చెప్పుకునేందుకు తాను గర్వపడుతున్నానని తెలియజేశారు. చంద్రగిరి ప్రజల అభిమానాన్ని చూరగొన్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడిగా మీ ముందుకు వస్తున్నానని తనను ఆదరించి ఆశీర్వదించాలని, వైఎస్‌ఆర్ సీపీని గెలిపించాలని కోరారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ.. సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రజా సేవకు అంకితమవుతానన్నారు.

ఇది కదా అభివృద్ధి

- కొటాల గ్రామ పంచాయతీలో రూ.7.74 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా, రూ.23.94 కోట్ల సంక్షేమ నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు.


కందులవారిపల్లిలో జెండా ఆవిష్కరణ

- చిన్న రామాపురంలో రూ.8.69 కోట్లతో 234 పనులు చేపట్టారు. 4,798 మంది లబ్ధిదారులకు నేరుగా వారి అకౌంట్లలోనే రూ.17.79 కోట్లు సంక్షేమ నిధులు జమ చేశారు.
- కందుల వారి పల్లిలో రూ.9.21 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా, 3,729 మంది లబ్ధిదారులకు రూ.15 కోట్ల సంక్షేమ నిధులు పంపిణీ చేశారు.
- ఎ.రంగంపేటలో రూ.9.41 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా, రూ.24.06 కోట్ల సంక్షేమ నిధులు 6,756 మంది లబ్ధిదారుల ఖాతాలకు చేర్చినట్లు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. అభివృద్ధి అంతా ఆన్ రికార్డు అని, విమర్శలు చేసే వారు సైతం చూసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు దేవారెడ్డి, నాగరాజు, కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మస్తాన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అంజమ్మకు నివాళి


అంజలి ఘటిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

పాకాల: మండలంలోని సామిరెడ్డిపల్లి గ్రామంలో మాజీ ఏఎంసీ చైర్మన్ జెట్టిగుండ్ల జనార్ధన్‌రెడ్డి తల్లి జెట్టిగుండ్ల అంజమ్మకు చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్‌ఆర్ సీపీ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అంజమ్మకు నివాళులర్పించారు. ఆదివారం సామిరెడ్డిపల్లిలో అంజెమ్మ కర్మక్రియల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే, తుడా చైర్మన్ హాజరై ఆమె చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. మాజీ ఎమ్మెల్యే ఎస్‌ఆర్. జయదేవ్‌నాయుడు, చెన్నకేశవరెడ్డి, నంగ నరేష్‌రెడ్డి, హరికృష్ణారెడ్డి, మునీశ్వర్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, సురేష్‌రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

ఓటేరులో వెల్లువెత్తిన ఆదరణ


ఓటేరు పంచాయతీలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

- ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి లక్ష్మికి అడుగడుగున నీరాజనం

తిరుపతి రూరల్: మండలంలో ఓటేరు పంచాయతీలో వైఎస్‌ఆర్ సీపీ నేతలకు జనం అపూర్వ స్వాగతం పలికారు. దేశం గర్వించేలా, ప్రతి పేదవాని ఇంట్లో సంక్షేమ ఫలాలను అందజేసిన జననేత జగనన్నకు జేజేలు అంటూ నినదించారు. గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి ఆదివారం ఓటేరు పంచాయతీలో పాదయాత్ర చేపట్టారు. గడప గడపకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధిని కరపత్రాల ద్వారా వివరించారు. పంచాయతీ పార్టీ అధ్యక్షుడు బీగాల చంద్రమౌళి ఆధ్వర్యంలో గ్రామస్తులు మంగళవాయిద్యాలు, పూలవర్షంతో ఆమెకు అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఇంటి ముందుకు వచ్చిన ఆమెకు స్థానిక మహిళలు హారతి పట్టి సాదర స్వాగతం పలికారు. సమస్యలకు నిలయంగా ఉన్న ఓటేరు పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డికే దక్కిందని స్థానికులు ఉద్ఘాటించారు. ప్రతి వీధిలోనూ ఆమెకు అభివృద్ధి పనులను చూపిస్తూ ఎమ్మెల్యే చెవిరెడ్డిపై తమ అభిమానాన్ని చాటారు. యువకుడు, చదువుకున్న వ్యక్తి, పెద్దలపై గౌరవం కలిగిన మోహిత్‌రెడ్డి ప్రజా జీవితంలోకి వచ్చినందున తమకు అంతా మంచే జరుగుతుందని విశ్వసిస్తున్నట్లు పలువురు మహిళలు తమ మనసులో మాటను బహిర్గతం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, రాజా, ఉపసర్పంచ్ చంద్రమౌళి, కిరణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

పాకాల: అగ్ని ప్రమాదంలో గాయపడిన మహిళ తిరుపతి రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆదివారం కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మంగళవారం మండలంలోని దామలచెరువు పంచాయతీ, కేశవ హరిజనవాడలోని గుండెకాయల జ్యోతిప్రసాద్, గుండెకాయల పార్వతి ఇంటిలో జరిగిన అగ్ని ప్రమాదం తెలిసిందే. ఈ ఘటనలో జ్యోతిప్రసాద్, పార్వతిలతో పాటు గాయపడిన మహేష్ శనివారం మృతి చెందాడు, అదే క్రమంలో ఆదివారం పార్వతి కూడా చికిత్స పొందుతూ మృతి చెందింది. గుర్తు తెలియని దుండగులు తమ ఇంటిని పెట్రోల్ పోసి నిప్పు అంటించారని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు త్వరగా దుండగులను పట్టుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


పార్వతి

త్రీడీ ఎఫెక్ట్ రొంబా సూపర్ డా..!


చంద్రగిరి కోటలో పుదుకుప్పం తమిళ హైస్కూలు విద్యార్థినీ విద్యార్థులు

సత్యవేడు: 'డే..డే.. అంగ్ పార్ డా..అంద పెరియ కాడు పాంబు నంబ మేల్‌కు వరుదు..రొంబా భయమా ఇరుక్కుదు..(రేయ్..రేయ్ అది చూడరా ..ఆ కొండ చిలువ మన మీదకు వస్తోంది.. నాకు చాలా భయంగా ఉంది)..'..అని కొందరు 'అమ్మో! మేలిరిందు పెరియ కల్ నంబు మేల్ వుయ్‌రా మరియక్కీదు.. పోయిడలాం ఇంగిరిందు(ఆ పెద్ద గ్రహ శకలాలు మన మీద పడేలా వస్తున్నాయ్..మనం ఇక్కడ నుంచి వెళ్లిపోదాం..)..త్రీ డీ ఎఫెక్ట్ రొంబా సూపర్ డా ..(త్రీడీ ఎఫెక్ట్ భలే ఉన్నాయ్ రా)' ఇదీ మండలంలోని పుదుకుప్పం తమిళ మీడియం హైస్కూలు విద్యార్థినీ విద్యార్థుల్లో ఒకింత భయం, ఆనందం, ఏదో కొత్త లోకంలో విహరిస్తున్నట్టు..ఊపిరి సలపనివ్వని ఉద్వేగంతో ఊగిపోయారు. ఈ స్కూలు నుంచి తొలిసారి 75మంది విద్యార్థినీ విద్యార్థులను ప్రత్యేక బస్సులో విజ్ఞాన విహారయాత్రకు తిరుపతి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు టీచర్లు తీసుకెళ్లారు. తొలుత తిరుపతి కలెక్టరేట్, ఆ తర్వాత చంద్రగిరి కోట, జూపార్క్, తిరుపతిలోని సైన్స్ సెంటర్, ఇస్కాన్ మందిరాన్ని సందర్శించారు. ఆయా ప్రాంతాల గురించి టీచర్లు వారికి వివరించారు. జూపార్క్‌లో రకరకాల వన్యప్రాణులను ప్రత్యక్షంగా చూసి కేరింతలు కొట్టారు. ఇవంతా ఒక ఎత్తైతే, సైన్స్‌సెంటర్ మినీ ఆడిటోరియంలో పది నిమిషాల నిడివితో 'అనిమల్ ప్లానెట్' త్రీడీ లఘు చిత్రం చూడడం వారికి సరికొత్త అనుభూతినిచ్చింది. త్రీ డీ కళ్లద్దాల ఎఫెక్ట్ వారిని వన్యప్రాణుల మధ్య సంచరిస్తున్నట్టు, గ్రహాంతరయానం చేసినట్టు అనుభూతికి గురై ఉద్వేగంతో తమ విద్యార్థులు కేరింతలు కొట్టారని ఇంగ్లిష్ టీచర్ జగదీష్ చెప్పారు. పట్నం చూడని తమిళనాడు సరిహద్దు మారుమూల ప్రాంతాల విద్యార్థులకు విజ్ఞాన విహారయాత్ర మధురానుభూతులు మిగిల్చింది. విహారయాత్రలో టీచర్లు శివ, ఏకాంబరం, మునిబాల, ఆంథోని, వ్యాయామోపాధ్యాయురాలు కె.గ్రేస్‌ప్రతిమ పాల్గొన్నారు.

అన్నయ్యను ఆశీర్వదించండి


పల్లెబాట కార్యక్రమంలో అన్న మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరుతున్న చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి


బీసీ కాలనీలో అనారోగ్యంతో ఉన్న వ్యక్తిని పరామర్శిస్తున్న చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి

- ఇంటింటా చెవిరెడ్డి కుటుంబానికి ఆత్మీయ స్వాగతం
- చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి

భాకరాపేట: చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సోదరుడి కుమారుడు చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి కోరారు. ఆదివారం చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట గ్రామ పంచాయతీలో పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గ్రామ పంచాయతీలో తుడా నిధులతో చేపట్టిన అభివృద్ధిని వివరించారు. అలాగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా.. అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డికి ప్రతి ఇంటి వద్ద ఆత్మీయ స్వాగతం లభించింది. పలువురు గ్రామ పెద్దలు పార్టీలకు అతీతంగా చెవిరెడ్డి కుటుంబానికి ఓటు వేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆకాష్‌రెడ్డి మాట్లాడుతూ పెదనాన్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రజలను నిరంతరం తమ కుటుంబ సభ్యులుగా భావించి సేవలు అందించడంతోనే ఈ రోజు ఏ గడపకు వెళ్లినా ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన అందిస్తున్న జగనన్నకు తిరిగి జనం జేజేలు పలుకుతారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాకిరి భూపాల్, వైఎస్‌ఆర్ సీపీ మండల అధ్యక్షుడు కొండారెడ్డి, గృహసారథుల మండల కన్వీనర్ ఖదీర్‌అహ్మద్, జెడ్పీటీసీ స్వరూప, డివిజన్ పార్టీ అధ్యక్షుడు గురుశంకర్, ఉమామహేశ్వర్‌రెడ్డి, మహేంద్రరెడ్డి, ముత్తుంశెట్టి మధు, సుబ్రమణ్యం, హరినాథ్, రమణ, సావిత్రి, శారద, కళావతమ్మ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు ఉపాధ్యాయుడికి ఘన సన్మానం


తెలుగు ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌నాయుడుని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు, బంధువులు

పాకాల: దామలచెరువు జెడ్పీ హైస్కూల్‌లో పదవీవిరమణ పొందిన తెలుగు ఉపాధ్యాయుడు ఎం.చంద్రశేఖర్‌నాయుడుని ఘనంగా సత్కరించారు. ఆదివారం స్థానిక హైస్కూల్‌లో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తోటి ఉపాధ్యాయులు, బంధువులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. విద్యార్థుల ఉన్నతికి కృషి చేసిన ఆయన శేష జీవితం సంతోషంగా గడవాలని బంధువులు, తోటి ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్‌ను అరికట్టవచ్చు

- ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్


క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖర్

చంద్రగిరి: ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తించగలిగితే పూర్తిగా అరికట్టవచ్చని ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. చంద్రగిరిలోని ఆర్‌హెచ్‌టీసీలో ఆదివారం ఎస్వీ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహించారు. క్యాన్సర్ ఎలా వస్తుంది, అరికట్టేందుకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ క్యాన్సర్ రావడానికి గల కారణాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. క్యాన్సర్ లక్షణాలు నోటి పుండ్లు, నోటిలో గడ్డ, ఆహారం తీసుకోవడంలో గొంతునొప్పి, నెలసరిలో అధిక స్రావం, మల, మూత్రవిసర్జనలో మార్పులు, వక్షోజాలలో గడ్డలు, చనుమొనల నుంచి రక్తస్రావం, చర్మంపై మచ్చలు వంటివి ఉంటాయన్నారు. మద్యపానం, ధూమపానంతో క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందన్నారు. తొలిదశలోనే ప్రాథమిక పరీక్షలు చేయించుకున్నట్లయితే క్యాన్సర్‌ను గుర్తించవచ్చని, సరైన చికిత్సలు అందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సునీత, వైద్యులు పాల్గొన్నారు.